# పత్రికా ప్రకటన

25.07.2018

సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి ఈ నెల 29 వ తేదీన ఉదయం నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత బంగారుబోనం సమర్పించనున్నట్లు రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడిపరిశ్రమల అభివృద్ధి మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి శ్రీ తలసాని శ్రీనివాసయాదవ్ ప్రకటించారు. సికింద్రాబాద్‌లోని మానేపల్లి జ్యూవెలర్స్‌లో అమ్మవారికి సమర్పించే బోనం తయారీ పనులను బుధవారం మంత్రి శ్రీనివాసయాదవ్ కార్పోరేటర్ అతెల్లి అరుణగౌడ్, ఈఓ అన్నపూర్ణలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి భక్తులు చెల్లించుకున్న మొక్కుల రూపంలో వచ్చిన 3 కిలోల 80 గ్రాముల బంగారంతో బోనాన్ని తయారు చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ బోనంపై మహంకాళి అమ్మవారితో పాటు మాణిక్యాలమ్మ రూపాలు ఉంటాయని, ఇందులో మహంకాళి అమ్మవారి రూపానికి 285 వజ్రాలతో అలంకారం చేపట్టగా, అందులో 125 వజ్రాలను అమర్చడం జరిగిందని చెప్పారు. మరో రెండు రోజులలో బోనం తయారి పూర్తవుతుందని చెప్పారు. 10 మంది బోనం తయారీలో నియమనిష్టలతో నిమగ్నమైనట్లు మంత్రి శ్రీనివాసయాదవ్ కు మానేపల్లి జ్యూవెల్లర్స్ మేనేజింగ్ డైరెక్టర్ రామారావు వివరించారు. 29 వ తేదీ ఉదయం 8.30 గంటలకు ఆదయ్యనగర్ కమాన్ నుండి బంగారు బోనంతో పాటు వెయ్యి బోనాలతో అమ్మవారి ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్ళి అమ్మవారికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యురాలు కల్వకుంట్ల కవిత బోనం సమర్పించడం జరుగుతుందన్నారు. బోనాల అంగరంగవైభవంగా నిర్వహించేందుకు ఇప్పటికే పెద్దఎత్తున ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయని ఆయన వివరించారు.